మంగళవారం
21 ఏప్రిల్ 2026
సంపుటి: 18 సంచిక:95
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..
Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

# ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

RNI No. APTEL/2008/24928Postal
Registration No.: VZM/22/2020-2022
Period of Renewal

## పేరు మార్చుకుంటా..

కేసీఆర్.. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటా: సీఎం రేవంత్



2 లో

డిజిటల్ అరెస్టుల కేసుల్లో

## చదువుకున్నవారే మోసపోతున్నారు

- చీఫ్ జస్టిస్ ఆందోళన



-న్యూఢిల్లీ : డిజిటల్ అరెస్టుల కేసుల్లో బాగా చదువుకున్నవారే మోసపోవడం దిగ్భ్రాంతి కలిగిస్తోందని భారత చీఫ్ జస్టిస్ సూర్య కాంత్ వ్యాఖ్యానించారు. ఇటువంటి కేసుల్లో ఇటీవల ఒక వృద్ధురాలు తన రిటైర్‌మెంట్ ప్రయోజనాలన్నింటినీ కోల్పోవడాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. డిజిటల్ అరెస్టుకు సంబంధించిన బాధితుల సుమోటో కేసును అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి బెంచ్ ముందు ప్రస్తావించిన

వివరాలు2లో..

# అన్నదానం గొప్పది

## - పుట్టిన రోజున క్యాంటీన్‌లో స్వయంగా వడ్డించిన ముఖ్యమంత్రి దంపతులు

విజయవాడ అర్బన్ : అన్నదానం అన్నిటి కంటే పవిత్రమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి విజయవాడలోని పటమట అన్న క్యాంటీన్‌కు తన సతీమణి భువనేశ్వరితో కలిసి సోమవారం వెళ్లారు. క్యాంటీన్‌కు అల్పాహారం నిమిత్తం వచ్చిన వారికి స్వయంగా ఇరువురూ వడ్డించారు. అనంతరం చంద్రబాబు, భువనేశ్వరి అల్పాహారం తిన్నారు. ఆ తర్వాత చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో బాధపడకూడదని, అన్నదానంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆంధ్ర ప్రదేశ్ అంటేనే అన్నపూర్ణ. దేశానికి అన్నంపెట్టిన రాష్ట్రమని పేర్కొన్నారు. అన్న వితరణకు శక్తి మేరకు ఎవరైనా విరాళాలు ఇవ్వొచ్చన్నారు. అన్న క్యాంటీన్లలో పేదల ఆనందం చూసి చాలా సంతృప్తినిచ్చిందని తెలి పారు. పటమట అన్న క్యాంటీన్ చాలా

వివరాలు2లో..



నిజరూపంలో

# అప్పన్న దర్శనం

మురిసిన భక్త జనం-ఘనంగా చందనోత్సవం
తెల్లవారుజామున 3.20 గంటల నుంచి సామాన్య భక్తులకు దర్శనం
క్యూలైన్లలో భక్తులకు నిరంతరం తాగునీరు, మజ్జిగ సరఫరా
సుమారు 1.2 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని దేవస్థానం అధికారుల అంచనా

సింహాచలం,:సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనృసింహుని చందనోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. అప్పన్న నిజరూప దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ఉత్సవంలో భాగంగా వేకువజామున సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలిపి ప్రభాతారాధనలు నిర్వహించారు. అనంతరం పండితుల వేదమంత్రోచ్చారణల నడుమ స్థానాచార్యులు టీపీ రాజగోపాల్ పర్యవేక్షణలో ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యుల ఆధ్వర్యంలో అర్చకులు కళావాహన చేసి అనాదిగా వస్తున్న ఆచారాన్ని పాటిస్తూ వెండి బొరిగెలతో ఏడాది పొడవునా స్వామి పైపూతగా ఉండే చందనాన్ని తొలగించారు. నీరాజనాలిచ్చిన తరువాత సింహాచలం దేవస్థానం అనువంశిక ధర్మకర్త, గోవా గవర్నర్ పూసపాటి అశోక్‌గజపతిరాజు, కుటుంబ సభ్యులకు తొలి దర్శనాన్ని కల్పించారు. తరువాత రాష్ట్ర ప్రభుత్వం తరపున హోం మంత్రి వంగలపూడి అనిత స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానాల ప్రతినిధులు అప్పన్నకు పట్టువస్త్రాలిచ్చారు.సామాన్య భక్తులకు ఉదయం 3.20 గంటల నుంచి దర్శనాన్ని అధికారులు కల్పించారు. మంత్రులు, జిల్లా కలెక్టర్ ప్రకటించిన

వివరాలు2లో..



జెఇఇ మెయిన్-2లో

## తెలుగు విద్యార్థుల ప్రభంజనం

-- 10 మందికి 100 శాతం స్కోరు



న్యూఢిల్లీ : దేశంలో లక్షలాది మంది విద్యార్థులు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న జెఇఇ మెయిన్ సెషన్-2 ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. మధ్యాహ్నం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టిఎ అధికారులు.. తాజాగా పేపర్-1 (బిఇ/బిటెక్) పరీక్ష తుది ఫలితాలను ప్రకటించారు. అభ్యర్థులు తమ అప్లికేషన్ నెంబర్, పాస్‌వర్డ్, క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.జెఇఇ మెయిన్‌లో మనోళ్లదే హవా..జెఇఇ మెయిన్ తుది విడత ఫలితాల్లో తెలుగు విద్యార్థులు సత్తా చాటారు. ఈ పరీక్షల్లో దేశవ్యాప్తంగా 26 మందికి 100 పర్సంటైల్ స్కోరు

వివరాలు2లో..

ఉధంపూర్ లో లోయలో పడిన

## బస్సు... 15మంది మృతి



శ్రీనగర్ : జమ్మూ-కశ్మీర్‌లోని ఉధంపూర్ లో సోమవారం బస్సు లోయలో పడిన ఘటనలో సుమారు 15 మంది మరణించినట్లు పోలీసులు తెలిపారు. రామ్‌నగర్ నుండి ఉధంపూర్ వెళ్తుండగా మధ్యలో జాలో అనే ప్రాంతంలో సోమవారం ఉదయం 10 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. కొండ మలుపు వద్ద దారి కనిపించకపోవడంతో బస్సు లోయలో పడిందని, ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఉధంపూర్ డీఐజీ శివకుమార్ శర్మ పేర్కొన్నారు. 15 మంది మరణించగా, మరో 20 మంది తీవ్ర గాయాలపాలయ్యారని అన్నారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని అన్నారు. జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉధంపూర్ బస్సు ప్రమాదం హృదయ విదారకమని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఎక్స్ లో పోస్ట్ చేశారు.

# అమెరికాతో వాణిజ్య చర్చలు ప్రారంభం



వాషింగ్టన్ : అమెరికాతో ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ)పై వాషింగ్టన్‌లో కీలక చర్చలు సోమవారం ప్రారంభమయ్యాయి. భారత చీఫ్ నెగోషియేటర్ దర్పణ్ జైన్ నేతృత్వంలోని 12 మంది భారతీయ అధికారుల బృందం మూడు రోజుల పాటు అమెరికా ప్రతినిధులతో చర్చలు జరపనుంది. ఫిబ్రవరిలో జరగాల్సిన చర్చలు వాయిదా పడిన తర్వాత జరుగుతున్న మొదటి అధికారిక భేటీ ఇదే. భారత బృందం అమెరికా అమలు చేస్తున్న కొత్త 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధానం నేపథ్యంలో ఈ ఒప్పందాన్ని తిరిగి సమన్వయం చేసే పనిలో పడిందని వాణిజ్య శాఖ వర్గాలు తెలిపాయి. ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి విడత చర్చలు దాదాపు ఖరారయ్యాయని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. అమెరికా విధిస్తున్న కొత్త గ్లోబల్ టారిఫ్‌ల నేపథ్యంలో భారత ఉత్పత్తులకు ఆ దేశ మార్కెట్‌లో అత్యంత ప్రాధాన్యతతో కూడిన ప్రవేశం (ప్రిఫరెన్షియల్ మార్కెట్ యాక్సెస్) కల్పించడమే లక్ష్యంగా భారత బృందం చర్చలు జరుపుతోందన్నారు. ఫిబ్రవరి 20న అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుతో పాత సుంకాల విధానం రద్దయిన సంగతి తెలిసిందే. అయితే, ప్రస్తుతం అమెరికా ప్రభుత్వం సెక్షన్ 122 కింద అన్ని దేశాల ఉత్పత్తులపై 10 శాతం సుంకాలను విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఇతర దేశాల కంటే భారత్‌కు మెరుగైన ప్రయోజనం లభించేలా ఒప్పందాన్ని మలచాలని కేంద్రం భావిస్తోంది. మన దేశంతో పోటీపడే ఆగేయాసియా, పొరుగు దేశాల కంటే మెరుగైన డీల్ పొందేలా భారత్ పావులు కదుపుతోందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. ఈ భారత ప్రతినిధి బృందంలో వాణిజ్య, కస్టమ్స్, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలకు చెందిన అధికారులు ఉన్నారు.

# జపాన్‌లో భూకంపం



2 లో

సునామీ హెచ్చరికలు జారీ
3 మీటర్ల ఎత్తున ఎగసిపడిన అలలు
స్వల్పంగా ఆస్తి నష్టం

## పెచ్‌ప్రద ఆయిల్ రిఫైనరీలో అగ్నిప్రమాదం

మోదీ పర్యటనకు ఏర్పాట్లు చేస్తుండగా ఘటన



2 లో

## బ్యాంకర్లు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి సహకరించాలి

**జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి**




ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 20: పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి అధ్యక్షతన బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించబడింది. జిల్లాలోని వివిధ బ్యాంకుల పనితీరు, రుణ ప్రణాళికలు మరియు ప్రభుత్వ ప్రాధాన్యత రంగాల పురోగతిపై ఈ సందర్భంగా సమగ్రంగా చర్చించారు.వార్షిక రుణ ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను బ్యాంకులు సకాలంలో చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా వ్యవసాయం, విద్య, మరియు స్వయం సహాయక సంఘాలకు అందించే రుణాల పంపిణీలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ జీవనోపాధి పథకాల కింద ఎంపికైన లబ్ధిదారులకు బ్యాంకర్లు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారుజిల్లాలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని, వారికి అవసరమైన ఆర్థిక తోడ్పాటును అందించాలన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు కూడా బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.బ్యాంక్ మేనేజర్లు ప్రతి వారం ఒక నిర్దిష్ట సమయాన్ని కేటాయించి, నేరుగా వినియోగదారుల సమస్యలను వినాలి. ప్రజలు తమ ఫిర్యాదులను సులభంగా తెలియజేయడానికి వాట్సాప్ నంబర్లను కూడా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.జిల్లా అభివృద్ధి పథంలో బ్యాంకర్ల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకులు తమ సహకారాన్ని కొనసాగించాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారుఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్ వైశాలి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సోమశేఖర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, నాబార్డ్ (చీూదీూ=ఐ) అధికారులు మరియు జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించండి

**జిల్లా కలెక్టర్ డా: ఎన్. ప్రభాకర రెడ్డి**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 20: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ డా:ఎన్. ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజల కోరిక మేరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ దిలీప్ చక్రవర్తితో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు. ఈ వేదిక ద్వారా అందే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాల్సిన బాధ్యత ప్రతీ అధికారిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేపట్టి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు తెలిపారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా జిల్లా అధికారే పరిశీలన చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. ఎండార్స్మెంట్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని,జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పిజిఆర్ఎస్ కు 93 వినతులు అందాయిపిజిఆర్ఎస్ 69, రెవిన్యూ క్లినిక్ 24 అర్జీలు వచ్చాయని తెలిపారుఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి.

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వానికి వతిరేక విధానాలను తిప్పి కొట్టాలి - ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య.**

(ప్రజాస్వామ్యం) విజయనగరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికులంతా పోరాటాలకు సిద్ధం కావాలని, కార్మికులపై దాడుల ఆపాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య అన్నారు. సోమవారం ఏఐటీయూసీ 12వ జిల్లా మహాసభలను నిర్వహించారు. ముందుగా పట్టణంలో స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ నుండి కన్యకా పరమేశ్వరి కోవెల మీదుగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు వివిధ కళాబృందాల నడుమ భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రంగరాజు అధ్యక్షతన నిర్వహించిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందన్నారు. కార్పొరేట్ కంపెనీలైన అంబానీ ఆదాని ఆస్తులు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయిన్నారు. 3వ సారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ , ఎన్డీఏ కూటమి ప్రభుత్వం






కార్మికులను బానిసలుగా మారటానికి 44 చట్టాలను 4 లేబర్ కోడ్లుగా కుదించి అత్యంత వేగంగా అమలు చేసే ప్రయత్నం చేస్తుందని,. కార్మిక వ్యతిరేక కోడ్ల ఉపసంహరణకు పోరాటాలు ఉధృతం చేయాల్సి అవసరం ఉందన్నారు. గ్రామాలలో వ్యసాయ కార్మికుల వలసలను రూపుమాపాలనే లక్ష్యంతో చట్టసభల్లో సిపిఐ, వామపక్షవాదులు ఆనాటి ప్రభుత్వంతో పోరాడి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆ చట్టాన్ని వి.బి.జి. రామ్.జి పథకంగా మార్పుచేసింది. ఇది అత్యంత దారుణం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26 27 28 తేదీలలో తిరుపతిలో జరిగే రాష్ట్ర మహాసభలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి .కామేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల కోసం ఏఐటీయూసీ 106 సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉన్నాయన్నారు. కేంద్రంలో 12 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్మికులకు ఏమి చేసిందో చెప్పాలన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో కార్మికుల కోసం కీలక పాత్ర ఏఐటియుసి పోషించిందన్నారు. దేశంలోనే కాకుండా రాష్ట్రంలో కార్మికుల పక్షాన ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉందన్నారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఓ మ్మి రమణ మాట్లాడుతూ ఏఐటీయూసీ చేసే పోరాటాలకు ఎన్నడు సిపిఐ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు, మధ్యాహ్న భోజన పథక కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె స్రవంతి , తదితర నేతలు పాల్గొన్నారు

# ఘనంగా 76వ పుట్టినరోజు వేడుకలు

(ప్రజాస్వా మ్యం) విజయనగరం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనస భ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారు పట్టణంలో గల చెవిటి మూగ పాఠశాల విద్యార్థులతో కేక్ కట్ చేయించి, అందరికి పంచిపెట్టారు. అదేవిధంగా పార్టీ నాయకులు ఇచ్చిన రూ. 1,14,000/-ల విరాళమును పాఠశాల యాజమాన్యం వారికి అందజేశారు. తదుపరి విజయనగరం పట్టణంలోని 19వ డివిజన్ లంకాపట్నంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం త్రాగునీరు అందించేందుకు పార్టీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన నూతన =ూ వాటర్ ప్లాంట్‌ను శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు గారు ప్రారంభించడం జరిగింది. మరియు పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి పుస్తకాలు పంపిణీ చేసారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్న కాంటీన్ లలో ఈరోజు ఉచిత భోజనం అందించేందుకు ఆయన సతీమణి శ్రీమతి నారా భువనేశ్వరి గారు విరాళం ఇవ్వడం జరిగింది, అందులో భాగంగా =ఱ కాంప్లెక్స్ వద్ద గల అన్న కాంటీన్‌లో పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ శ్రీ



కిమిడి నాగార్జున గారు, శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయ లక్ష్మి గజపతి రాజు అందరికి ఉచితంగా భోజనాలు వడ్డించడం జరిగింది.డెఫ్ అండ్ డంబ్ పాఠశాలకు విరాళం ఇచ్చిన దాతలు : 1) గౌ. పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు : రూ.6,000/-2) ప్రసాదుల లక్ష్మి వరప్రసాద్ : రూ.6,000/-3) పూసపాటి జె.జె.దేవ వర్మ (రాజేష్): రూ.6,000/-4) గంటా రవి ఃఅ గంటా అనూష : రూ.12, 000/-5) గంటా పోలినాయుడు : రూ.6,000/-6) కర్రోతు వెంకట నర్సింగరావు ఃఅ రాధామణి : రూ.6,000/-7) సువ్వారి అనురాధ బేగం :రూ.6,000/-8) పాసి అప్పలనాయుడు : రూ.6,000/-9) పడాల జోగేష్ :రూ.6,000/-10) ఆల్తి బంగారుబాబు : రూ.6,000/-11) అవనాపు విజయ్ ఃఅ భార్గవి : రూ.12,000/-12) కొర్నాన రాజ్యలక్ష్మి :రూ.6,000/-13) వారణాసి మల్లిబాబు : రూ.6,000/-14) సువ్వాడ శ్రీను :రూ.6,000/-15) బూడి కృష్ణ : రూ.6,000/-16) 11వ క్లస్టర్ సభ్యులు : రూ.12,000/-



# అన్నా క్యాంటిన్లు పేదల ఆకలి తీర్చే అక్షయపాత్రలు

**రాష్ట్ర మంత్రి - కొండపల్లి శ్రీనివాస్**

ప్రజాస్వామ్యం / గజపతినగరం:

అన్నా క్యాంటిన్లు పేదల ఆకలి తీర్చే అక్షయపాత్రలు అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి 76వ పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గ కేంద్రం గజపతినగరంలో నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో ఉచిత అల్పహార పంపిణీ కార్యక్రమంలో మంత్రి





శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదలు, చిన్న చిన్న పనులు చేసుకునే వారెవరు ఆకలితో ఉండకూడనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటిన్లతో వారి కడుపు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రతి ఒక్కరికి అల్పహారం పంపిణీ చేయడంతో పాటు ఆయన కూడా స్వయంగా అల్పాహారం రుచి చూశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పి వి గోపాలరాజు, నియోజకవర్గంలోని నాలుగు మండల పార్టీల అధ్యక్షులు, ముఖ్యనేతలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి కలెక్టర్



ప్రజాస్వామ్యం/కురుపాం, ఏప్రిల్ 20: పేద ప్రజల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అన్నా క్యాంటీన్' పథకం కురుపాం నియోజకవర్గంలో ప్రారంభమైంది. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డితో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఈ క్యాంటీన్‌ను రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ? కేవలం 5 రూపాయలకే నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించడం ద్వారా పేదలు, కూలీలు మరియు సామాన్యులకు గొప్ప ఊరట కలుగుతుందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎవరూ ఆకలితో అలమటించకూడదనేది ముఖ్యమంత్రి ఆశయమని, దానిని నెరవేర్చే దిశగా ఈ క్యాంటీన్లు పనిచేస్తాయని అన్నారు. ఈ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారుఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు వీరేష్ చంద్ర దేవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బిడ్డిక పద్మావతి, నాయకులు బొంగు సురేష్, ట్రైకర్ బోర్డ్ డైరెక్టర్ పువ్వుల లావణ్య, దత్తి లక్ష్మణరావుతో పాటు స్థానిక నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.క్యాంటీన్ ప్రారంభం అనంతరం ఎమ్మెల్యే మరియు కలెక్టర్ వడ్డింపు ప్రక్రియను పరిశీలించి, భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## వేసవిలో తాగునీటి సమస్య ఉండరాదు

**ఇప్పటికే పటిష్ట చర్యలు.. మరింత శ్రద్ధ తీసుకోవాలని హితవు**




ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 20 : వేసవిని దృష్టిలో ఉంచుకుని జిల్లా వ్యాప్తంగా తాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే తాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, మరింత ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హితవు పలికారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. దీనిపై ప్రజలకు అవగాహన కల్పించేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఎక్కడైనా పైపులైన్లు లేదా మోటార్లు మరమ్మతులకు గురైతే, వెంటనే స్పందించి పరిష్కరించాలని, అవసరమైన మెటీరియల్‌ను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు.హర్ ఘర్ జల్' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. కొన్ని చోట్ల పైపులైన్లు వేసినా కుళాయిలు ఇవ్వలేదని, మరికొన్ని చోట్ల ట్యాంకులు నిర్మించినా బోర్ల సౌకర్యం లేదని గుర్తించామని, వీటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆన్-గోయింగ్ పనులన్నింటినీ మార్చి 2027 లోగా పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్యాంకులను 2028 వరకు గడువు ఉన్నప్పటికీ, ఈలోగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.దిలీప్ చక్రవర్తి, గ్రామీణ నీటిసరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజినీర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 3వ వార్డు వైకాపా అధ్యక్షులుగా అల్లిపిల్లి నర్సింగరావు



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం జీవిఎంసీ 3 వ వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షులు గా నియమితులైన అల్లిపిల్లి నరసింగరావు నియోజకవర్గం ఇంచార్జి మజ్జి శ్రీనివాసరావు ను ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువా సత్కరించి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ సందర్బంగా అల్లిపిల్లి నర్సింగరావు మాట్లాడుతూ వార్డులో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా రానున్న రోజులలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు పుట్టిన రోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

--మంత్రి కొండపల్లి ఆధ్వర్యంలో నెలివాడ లోమెగా రక్తదాన శిబిరం . -- 57 వ సారి రక్తదానం చేసిన డి.వి.ఆర్ మాస్టారు



ప్రజాస్వామ్యం/బొండపల్లి, (గజపతినగరం):
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం మండలంలోని నెలివాడ ఎస్ఎస్ఎన్ ఫంక్షన్ హాలులో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత శాఖ మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా క్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న అలుపెరుగని నాయకుడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఆయన పుట్టిన రోజున ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం



అభినందనీయం అని, రక్తదానం చేయడం అంటే ప్రాణదానంతో సమానమని, యువత ఇటువంటి సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ మెగా రక్తదాన శిబిరానికి నియోజకవర్గ స్థాయి నుంచి భారీగా స్పందన లభించింది. ఈ మెగా రక్తదాన శిబిరంలో 316 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. ముఖ్యంగా డివిఆర్ మాస్టారు 57 వ సారి రక్తదానం చేయడం ఈ రక్తదాన శిబిరం లో జరిగిన ల గొప్ప విషయం .

ఈ కార్యక్రమంలో టిడిపి పొలిట బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ పీవీవి గోపాలరాజు , మాజీ జెడ్పిటిసి మక్కువ శ్రీధర్, సాయి సిద్ధార్థ కళాశాలల కరస్పాండెంట్ సీరంరెడ్డి చంద్రశేఖర్,టిడిపి నాయకులు సీరంరెడ్డి రామ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ వైకుంఠం ప్రదీప్ కుమార్, పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు బంగారు నాయుడు , ,పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక నాయకులు, మెడికల్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి



ప్రజాస్వామ్యం/పాచిపెంట ఏప్రిల్ 20: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క వేడుకల్లో మంత్రి సంధ్యారాణి గారితో పాటు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారురాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చేస్తున్న సేవలను కొనియాడారు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పథకాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న నాయకుడు అని కొనియాడారు."76 ఏళ్ల వయస్సులో కూడా నవ యువకుడిలా నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు'రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం అనే ధ్యేయాలతో ఆయన నిరంతరం ముందుకు సాగుతున్నారని మంత్రి తెలిపారు.అలాంటి దూరదృష్టి గల నాయకుడి నాయకత్వంలో పని మంత్రిగా పని చేయడం తనకు ఎంతో గర్వకారణం అని మంత్రివర్యులు పేర్కొన్నారురాష్ట్రంలో ఎవరూ ఆకలితో అలమటించకూడదనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి గొప్ప దూరదృష్టికి "అన్న క్యాంటీన్" నిదర్శనం.ప్రతిరోజూ సుమారు 2.70 లక్షల మంది కేవలం రూ.5కే భోజనం పొందుతూ పేదలకు ఆహార భద్రతను అందిస్తున్నారఅలాగే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు విస్తృతంగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. సాలూరు నియోజకవర్గానికి రూ.1 కోటి 50 లక్షలు మంజూరు చేసి ప్రజలకు అండగా నిలిచారని మంత్రి పేర్కొన్నారు. తదనంతరంపారమ్మ కొండ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి

## ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76 వ పుట్టినరోజు వేడుకలు



భీమునిపట్నం,ప్రజాస్వామ్యం జీవిఎంసీ 3 వ వార్డు టిడిపి అధ్యక్షులు గొలగాని నరేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి కనకల అప్పలనాయుడు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గంటా కార్యాలయం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చిక్కాల విజయబాబు కేక్ కట్ చేయగా పార్టీ నాయ కులు, కార్యకర్తలు చంద్రబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేసారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ స్వర్ణాంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న పరిపాలనా ధక్షకుడు అని కొనియాడారు. అనంతరం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టె, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం చిన్న బజార్ అన్నా క్యాంటీన్ లో నిరుపేదలకు ఉచితంగా మధ్యాహ్నం భోజనం పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో మాజీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మాజీ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం సంక్షేమ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గాడు సన్యాసినాయుడు, భీమిలి, పద్మనాభం, ఆనందపురం తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమునిపట్నం మండల విద్యాశాఖ అధికారి 2 గా డొకర శ్రీనివాసరావు



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాటితూరులో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న డొకర శ్రీనివాసరావును రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయభాస్కర్ భీమునిపట్నం మండల విద్యాశాఖ అధికారి - 2 గా నియమించారు. మంచి వ్యక్తిత్వం, కష్టపడే తత్వం, అందరివాడు గా మంచి పేరున్న డొకర శ్రీనివాసరావును మండల విద్యాశాఖ అధికారిగా నియమించడం పట్ల ఉపాధ్యాయులందరూ సంతోషం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా భీమునిపట్నం మండలంలోని రూరల్ అర్బన్ ప్రధానోపాధ్యాయులు ఇతర ఉపాధ్యాయులు యూనియన్ నాయకులు డొకర శ్రీనివాసరావును అభినందించారు. మండల విద్యాశాఖ అధికారిణి 1 ఎం. శివరాణి మాట్లాడుతూ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేసే వ్యక్తిని మండల విద్యాశాఖ అధికారిగా నియమించడం పట్ల సంతృప్తిని వ్యక్తపరిచారు. శివరాణి తో కలిసి ఉపాధ్యాయులకు తమ సేవలు అందిస్తామని, ఆమెకు తన వంతు సహకారం అందిస్తానని డొకర శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు రెడ్డిపల్లి అప్పలరాజు, పి. శ్రీనివాసరావు, దాలిబాబు, ఎల్ ఏ శ్రీనివాసరావు, మహేష్, సంతోష్, రమణారావు, రమాదేవి, మంగ, రామకృష్ణ, మోహన్ కృష్ణ, చిన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం-రాహత్ ద్వారా రోడ్డు ప్రమాద

# క్షతగాత్రులకు రూ. 1.5 లక్షల నగదు రహిత వైద్యం

**'గోల్డెన్' అవర్ లో చికిత్స ద్వారా బాధితుల ప్రాణాలకు భరోసా**
**డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా**
**పీఎం-రాహత్ పథకం అమలు**
**జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి**



ప్రజాస్వామ్యం / విజయనగరం: రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులకు ఉచిత తక్షణ వైద్యం సహాయం అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం-రాహత్ పథకాన్ని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం-రాహత్ పథకం పోస్టర్ను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితులకు 'గోల్డెన్' అవర్లో రూ.1.5 లక్షల వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ఉద్దేశించిన పీఎం-రాహత్ పథకాన్ని జిల్లా లో ట్రస్టు అనుబంధ గుర్తింపు పొంది ఆర్థో, పాలీట్రామా సేవలు అందుబాటులో ఉన్న 23 ప్రభుత్వాసుపత్రుల్లో అమలు చేస్తున్నామని ప్రకటించారు. పీఎం-రాహత్ పథకం అమలు కోసం ట్రస్టు కార్యాలయంలో ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితుల ఆర్థిక పరిస్థితులు, స్థానికతతో సంబంధం లేకుండా ఎవరికైనా సరే అసుపత్రుల్లో చేరినప్పుడు తక్షణ సాయం కింద ఏడు రోజులపాటు లేదా రూ.1.5 లక్షల విలువైన వైద్యాన్ని ఉచితంగా అసుపత్రులు అందిస్తాయని తెలిపారు.ఇన్ పేషెంట్ గా ఏడు రోజులు పాటు ఆసుపత్రిలో ఉండే అవకాశం ఉందని చెప్పారు. ఈ పథకం అమలులో ముఖ్యంగా 'గోల్డెన్ అవర్లో నగదు రహిత విధానంలో చికిత్స అందించడంవల్ల విలువైన ప్రాణాలు దక్కుతాయన్నారు. సత్వర చికిత్సతో త్వరగా క్షతగాత్రులు కోలుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ డాక్టర్ కె. సాయిరాం, ఎన్ఐసి డిస్టిక్ మేనేజంఎం. శ్రీధర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు

## ఈ సారి కూడా

# కార్పొరేటర్ స్థానం గెలుచుకుంటాం

**వార్డు వైకాపా అధ్యక్షులు జగ్గుపల్లి ప్రసాద్**



తగరపువలస, ప్రజాస్వామ్యం జీవిఎంసీ 1 వ వార్డులో వైఎస్సార్ సీపీ ని మరింత బలోపేతం చేస్తానని ఇటీవల వార్డు అధ్యక్షులు గా నియమితులైన పార్టీ సీనియర్ నాయకులు జగ్గుపిల్లి ప్రసాద్ స్పష్టం చేసారు. ఆయన నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో వార్డు అధ్యక్షులు గా 3 వ సారి నియమించిన నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు కు, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు మజ్జి సిరమ్మ కు ఈ సందర్భంగా ధన్యవాదములు తెలియచేసారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో మరోసారి కార్పొరేటర్ స్థానాన్ని వైసిపీ గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేసారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర పాలన గాడితప్పిందని 2029 లో జగన్మోహన్ రెడ్డి నాయకత్వం లో వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టడం ఖాయమని ఆన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు కుంచ శివ రామకృష్ణ, రొక్కం శ్రీను, దుంప సాయి, ప్రసన్న, త్రినాధ్, లంక రమేష్ పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వాప్నికుడు చంద్రబాబు: గంటా



మధురవాడ,ప్రజాస్వామ్యం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా అభివృద్ధి చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్న స్వర్ణాంధ్ర స్వాప్నికుడు చంద్రబాబు నాయుడని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. చంద్రబాబు పుట్టిన రోజును పురస్కరించుకుని మారికవలసలో సోమవారం కేక్ కట్ చేశారు. అలాగే అన్న క్యాంటీన్ లో భోజనాన్ని రుచి చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన అత్యంత సీనియర్ నాయకుడిగా పేర్కొన్నారు. 2024 లో అధికారం చేపట్టే నాటికి రూ. 10 లక్షల కోట్ల అప్పుతో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధిలోనూ.. సంక్షేమ పథకాల అమలులోనూ.. దేశంలోనే ముందు వరసలో నిలబెట్టారని ప్రశంసించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు, నాగోతి వెంకట సత్యనారాయణ, మన్యాల సోంబాబు, అక్కరమాని వెంకట్రావు, మొల్లి హేమలత, వాండ్రాసి అప్పలరాజు, చెట్టుపల్లి సన్యాసిరావు, ఈగల రవికుమార్, బోయి రమణ, గరే గుర్నాథ్, పోలిశెట్టి నాగేశ్వరరావు, కానూరు అచ్యుతరావు, శ్రీరామ్మూర్తి, మామిడి దుర్గారావు, నాగోతి సూర్య ప్రకాష్, నాగోతి శివాజీ, చెట్టుపల్లి గోపి, పిల్లా రాము, పీవీ నరసింహం, పిల్లా మోహన్ కృష్ణ, పంచదార్ల శ్రీనివాస్, మంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం



తగరపువలస, ప్రజాస్వామ్యం తగరపువలస పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డు నందు ఏర్పాటు చేసిన మజ్జిక చలివేంద్రాన్ని రాష్ట్ర పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, తగరపువలస పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొప్పల రమేష్ ఆదివారం ప్రారంభించి, చల్లని మజ్జిక ను దాహార్తులకు పంపిణీ చేసారు. తీవ్రమైన ఎండలు నేపథ్యంలో వడదెబ్బ నుండి ఉపశమనం పొందడానికి ఈ మజ్జిగ చలివేంద్రం దోహదపడుతుందని రమేష్ ఆన్నారు. తగరపువలస పద్మశాలి సంఘం అధ్యక్షుడు కొప్పల రమేష్, గౌరవ అధ్యక్షుడు మాదాబత్తుల గురునాథ్, సెక్రటరీ కోసూరు శ్రీను, మురళి ఆర్థిక సహాయం తో ఏర్పాటు చేసిన మజ్జిక చలివేంద్రం పంపిణీ కార్యక్రమం లో మాదాబత్తుల అప్పారావు, కొప్పల కృష్ణ, బ్యాంకు ఎల్లాజీ, తంగేటి సురేష్, గిడుతూరీ పూర్ణ, మామిడి రమేష్, తెడ్లాపు శివ శంకర్, జీన్స్ రామారావు, మొండి శ్రీను, మైక్ రమణ, మాదాబత్తుల కిశోర్, కొల్లి అదిబాబు, బోర శ్రీను, చింతల ఋషి, మాదాబత్తుల త్రినాథ్, కుంచం అప్పలరాజు, చింతల సురేష్, కుంచం సురేష్ పాల్గొన్నారు.

## 92వ ఉచిత హోమియో వైద్య శిభిరానికి విశేష స్పందన



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం స్థానిక చిన్న బజార్ డచ్ వీధిలో కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 92వ ఉచిత హోమియో వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిభిరం లో 105 మందికి హోమియో వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితముగా హోమియో మందులు పంపిణీ చేయడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్యులు టి.జగన్నాధ రావు, టి. జె. మోహన్, ఫౌండేషన్ ప్రతినిధులు కే.ఎస్.ఎన్. మూర్తి, కె.చంద్ర శేఖర్, కే.వి. భానోజిరావు, కే.శ్రీనివాసరావు, కే.చంద్ర శేఖర్ మరియు ఫౌండేషన్ సభ్యులు రాంబాబు, శ్రీనివాసరావు, బాల మాస్టర్, గంధ రాము, కిషోర్, నర్సింగ్రావు, దివ్య, భారతి, తాతాజీ పాల్గొన్నారు.

## ఆద్యంతం ఊగిసలాటే... 739 పాయింట్ల శ్రేణిలో కదలాడిన సెన్సెక్స్

ముంబై: అమెరికా-ఇరాన్ మధ్య మళ్లీ ఉద్రిక్తతలు, ముడిచమురు ధరల పెరుగుదల నేపథ్యంలో ప్రామాణిక ఈక్విటీ సూచీలు లాభ, నష్టాల మధ్య తీవ్ర ఊగిసలాటలకు లోనయ్యాయి. సోమవారం ఇంట్రాడే ట్రేడింగ్‌లో 739 పాయింట్ల శ్రేణిలో కదలాడిన సెన్సెక్స్ చివరికి 26.76 పాయింట్ల అతి స్వల్ప లాభంతో 78,520.30 వద్ద ముగిసింది. నిఫ్టీ 11.30 పాయింట్ల వృద్ధితో 24,364.85 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 12 రాణించగా.. ట్రెంట్ షేరు 3.33 శాతం ఎగబాకి సూచీ టాప్ గెయినర్‌గా నిలిచింది. బీఎ?సఈ స్మాల్‌క్యాప్ సెలెక్ట్, మిడ్‌క్యాప్ సెలెక్ట్ సూచీలు 0.15 శాతం వరకు నష్టపోయాయి. రంగాలవారీ సూచీల్లో పవర్ 1.24 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా ఉంది

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022